


ఆదివారం 3 మే 2026 పేజీలు : 8


# గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లా నిర్మాణానికి చర్యలు



ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేం దుకు జిల్లా పోలీస్ యంత్రాం గం అహర్నిశలు కష్టపడు తూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తె లిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గత నెలలో 16 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 28 మంది పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, గంజాయి వ్యస నం ద్వారా అలవాటుపడ్డ 14 మంది గంజాయి

# బాలికలు స్నేహ వేసవి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాలోని 15-18 సంవత్సరాలలోపు వయస్సు గల బాలికలు స్నేహ వేసవి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో మే 2 నుండి జూన్ 10 వరకు కౌమార బాలికలు 15-18 సంవత్సరాల లోపు వున్నా బాలికలకు స్నేహ వేసవి శిభిరాల నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయం మరియు క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పన నిర్మాణాత్మక శిక్షణ ప్రణాళిక అమలు పై ఏర్పాటు చేసిన సమావేశానికి



# కార్మిక కర్షకులు ఐక్య మత్యంతో ఏకమై 4, లేబర్ కోడ్స్ ల రద్దుకై ఉద్యమించాలి

పెట్టుబడి వ్యవస్థ, సామ్రాజ్యవాద అధి పత్య తీవ్రమైన దాడు లకు వ్యతిరేకంగా

పోరాడుతూ తమ హక్కులను, జీవనోపాధి గౌరవానికి పాటుపడాలి:

సిఐటియు జాతీయ కోశాధికారి సాయి బాబు

# శనగలు జొన్నలు పూర్తిగా రైతుల నుండి కొనుగోలు చేయాలి

పూర్తిగా కొనుగోలు చేసే వరకు రైతులతో కలిసి ఉద్యమం చే పడతాం

శనగలు, జొన్నలు కొనుగోలుకు ప్రభుత్వం దిగిరావడం ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రై తు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారిని తీవ్ర ఇ బ్బందులకు గురి చేస్తున్నాయని మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆరోపించారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. శనగలు జొన్నలు కొనుగోలు చే యాలని రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు తాము శ్రీకారం చుట్టగా దీనికి భయపడి ప్రభుత్వం వెంటనే దిగివచ్చిందని, త్వరలోనే శనగలు జొన్నలు కొనుగోలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించడం ఆశ్చర్య కరంగా ఉందని పేర్కొన్నారు. జొన్నలు, శనగలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దిగి రావడం ఇది బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన విజయమని ఆయన పేర్కొన్నారు.



# భూగర్భ గనులు, ఉపరితల గనుల్లోనూ సమస్యలు చక్కదిద్ది నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు కృషిచేస్తాము

## శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్




**మంచిర్యాల, 2, మే (ప్రజా జ్యోతి):** ఈ ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనులు, ఉపరితల గనుల్లోనూ సమస్యలు చక్కదిద్ది నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు కృషిచేస్తామని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. 2026--2027 ఆర్థిక సంవత్సరం మొదటి నెల అయిన ఏప్రిల్ మాసంలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాద కత వివరాలను మీడియా ప్రతినిధులకు శనివారం వివరించారు. శ్రీరాంపూర్ ఏరియా మార్చి ఉత్పత్తి లక్ష్యం 5,47,500 టన్నులకు గాను 3,07,200 టన్నులు సాధించినట్లు తెలిపారు. ఒక్క ఐకే 1ఏ గని మినహా శ్రీరాంపూర్ ఏరియా పరిధి లోని మిగిలిన ఐదు భూగర్భ గనులు వందశాతం ఉత్పత్తి సాధించాయన్నారు. వీటిలో ఎస్ఆర్పీ- 1 గని 123 శాతం, ఆర్కే ఎన్టీ 104 శాతం, ఆర్కే- 5 గని 102 శాతం, ఎస్ఆర్పీ- 3, ఆర్కే 7 గనులు 100 శాతంతో ఓవరాల్‌గా భూగర్భ గనులు 99 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు.ప్రైవేట్ కాంట్రాక్ట్ ఒప్పంద సమస్యలు, డీజిల్ కొరత కారణంగా ఓసీలలో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలే దన్నారు. కాగా ఎస్ఆర్పీ- ఓసీ లో ఇప్పటికే ఒక సంస్థ పనులు కొనసాగుతుండగా, మరొక సంస్థ పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. ఐకే ఓసీకి సైతం టెండర్ల ప్రక్రియ కొనసాగు తుండగా త్వరలోనే అక్కడ కూడా ఉత్పత్తి ప్రారంభమవు తుందని తెలిపారు.2026--2027 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64 లక్షల 30 వేల టన్నుల లక్ష్య సాధనకు ఈసారి ముందస్తు ప్రణాళికల తో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. గనుల వారీగా అధికారులు, మైనింగ్ సిబ్బంది, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, ఉద్యోగులతో కలిసి ఉత్పత్తి సాధనే లక్ష్యంగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం మొదటి సమావేశాన్ని ఆర్కే- 5 గనిలో నిర్వహించినట్లు తెలిపారు.ఏప్రిల్ మాసంలో భూగర్భ గనుల్లో మంచి ఉత్పత్తి నమోదైందని, రానున్న రోజుల్లోనూ అదే ఒరవడి కొనసాగిస్తూ ఉపరితల గనుల్లోనూ సమస్యలు చక్కదిద్ది నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధనకు కృషి చేస్తామని ధీ మా వ్యక్తం చేశారు.కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో మెడికల్ ఇన్‌వా లిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు 3,828 మందికి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. 277 మంది ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ చెల్లింపులు, 21 మందికి ఎమ్ఎమ్‌సీ చెల్లింపులు జరిపినట్లు చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన 9,751 మంది ఉద్యోగులకు సీపీఆర్ ఎంఎస్ కింద మెడికల్ కార్డులు అందజేసినట్లు తెలిపారు.

# మంచిర్యాలలో ఇండియన్ రెడ్ క్రాస్ స్పెషల్ మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభం



**మంచిర్యాల,2, మే (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం చీఫ్ సెక్రటరీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లాలో స్పెషల్మెంబర్‌షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు చర్యలు తీసుకున్నా రు.ఈ కార్యక్రమం లో భాగంగా మంచిర్యాల అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య ను వైస్ ప్రెసిడెంట్‌గా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించారు. మే 1 నుంచి మే 31, 2026 వరకు స్పెషల్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ డ్రైవ్‌ను అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య కార్యాలయం లో ప్రారంభించారు. మొదటగా ఈ. రాజేంద్ర ప్రసాద్‌ను రెడ్ క్రాస్ సభ్యుడిగా నమోదు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థగా పనిచేస్తుందని, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు స్వయంగా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని లేదా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయంలో సభ్యత్వం పొందాలని సూచించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలు చెప్పినట్టు చేస్తేనే లాభం ఎల్లారంలో రైతులకు వ్యవసాయ మెళకువలు

### యూరియా వాడకం తగ్గించాలని సూచన



**ఆసిఫాబాద్, మే 2 (ప్రజా జ్యోతి)** ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామంలో గురువారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం జరిగింది. జయశంకర్ అగ్రి యూనివర్సిటీ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన్ కేంద్ర, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. డా. ఎన్. మహేశ్ మాట్లాడుతూ యూరియాను మోతాదుకు మించి వాడితే పంటలకు, నేలకు నష్టమని, సమతుల్య ఎరువులే వాడాలన్నారు. పంటల విభిన్నీకరణ, వరి రకాల ఎంపికపై రైతులకు సూచనలు చేశారు. పంట మార్పిడితో నేల సారం పెరిగి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.డా. జి. ప్రియా సుగంధి సహజ వ్యవసాయంతో నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని, రసాయనాల వాడకం తగ్గించాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ సీతారాం, ఏఈవో స్వాతి, రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు చెప్పిన పద్ధతులు పాటిస్తామని రైతులు తెలిపారు. దీంతో దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం పెరుగుతుందని నిర్వాహకులు అన్నారు.

# గొంతులో ఇరుక్కపోయిన మటన్ ముక్క



**మంచిర్యాలరూరల్ మే 02(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో జరిగిన ఒక అప్రమత్తత, వైద్య నైపుణ్యం కలగలిపిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. 80 ఏళ్ల వృద్ధుడు రాములు భోజనం చేస్తున్న సమయంలో అనుకోకుండా మటన్ ఎముక గొంతులో ఇరుక్కుపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఒక్కసారిగా శ్వాస తీసుకోవడం కష్టంగా మారడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సమయస్ఫూర్తి చూపిన కుటుంబ సభ్యులు వెంటనే రాములను మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు తరలించారు.అక్కడ వైద్యుడు డా. నవీన్ ఆడెపు రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. ఆలస్యం చేయకుండా ఎండోస్కోపీ విధానాన్ని ఉపయోగించి గొంతులో ఇరుక్కున్న మటన్ ఎముకను విజయవంతంగా తొలగించారు.ఈప్రక్రియ చాలా జాగ్రత్తతో చేయాల్సినది.చిన్న పొరపాటు జరిగినా శ్వాసనాళం లేదా గొంతు లోపలి భాగాలకు గాయాలు కావచ్చు.కాని డా.నవీన్ ఆడెపు అనుభవం,నైపుణ్యం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా చికిత్స పూర్తయ్యింది.చికిత్స అనంతరం రాములు ఆరోగ్యం స్థిరపడడంతో వైద్యులు ఆయనను డిశ్చార్జ్ చేశారు.ఈఘటనతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకుని,డా.నవీన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈసంఘటన అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయానికి వైద్యసహాయం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. అలాగే నైపుణ్యం కలిగిన వైద్యులు ఉంటే ప్రాణాపాయ పరిస్థితులనూ సురక్షితంగా ఎదుర్కొనవచ్చని మరోసారి నిరూపితమైంది.

## ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ గడియారం అక్షయ



**మంచిర్యాల, 2,మే ( ప్రజా జ్యోతి ):** టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, పల్లవి దంపతుల కూతురు డాక్టర్ గడియారం అక్షయ ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ ను సాధించి ప్రతిభచాటారు. గాంధీ మెడికల్ కాలేజీలో నిర్వహించిన స్నాతకోత్సవం లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా డాక్టర్ పట్టా తో పాటు గోల్డ్ మెడల్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, తమ కూతురు ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా డాక్టర్‌గా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపారు. డాక్టర్ గడియారం అక్షయ సాధించిన ఈ విజయంపై టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఆస్తుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలి

**ఎస్ అండ్ పీసీ తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సమన్వయంతో కృషి అవసరం**



**మంచిర్యాల, 2,మే (ప్రజా జ్యోతి):** సింగరేణి సెక్యూరిటీ విభాగం పనితీరు, సంస్థ ఆస్తుల పరి రక్షణలో అనుసరించాల్సిన వ్యూహాలు, పోలీస్ విభాగం తో సమన్వయం వంటి అంశాలపై బెల్లం పల్లి రీజియన్ స్థాయిలో సమీక్ష సమావేశంను శనివారం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గెస్ట్ హౌజ్ కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి చీఫ్ సెక్యూరి టీ ఆఫీసర్ (కార్పొరేట్) బాలరాజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ అండ్ పీసీ విభాగం రోజువారీ వ్యవహారాలు, ఎదురవు తున్న సవాళ్లపై సమగ్రంగా చర్చించారు. శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, మందమర్రి సెక్యూరిటీ ఆఫీసర్ రవి సింగరేణి ఆస్తుల పరిరక్షణకు అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ముఖ్యంగా స్క్రాప్ దొంగల సమస్య, వారిని పట్టుకున్న తర్వాత ఎదురయ్యే ఒత్తిళ్లు, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల స్థితి వంటి అంశాలను ప్రస్తావించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని సెక్యూరిటీ విభాగం, ఎస్ అండ్ పీసీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సమన్వయంతో పనిచేయాలని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (కార్పొరేట్) బాలరాజు సూచించారు. అలాగే పోలీస్ విభాగంతో సమన్వయం పెంచి సంస్థ ఆస్తుల రక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్, మందమర్రి ప్రాంతాల సెక్యూరిటీ అధికారులు, ఎస్ అండ్ పీసీ ఇన్స్పెక్టర్లు, జమేదార్లు, ఇంటెలిజెన్స్ గార్డులు, ఎం.టి.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సంక్షేమ పథకాలన్నీ పూర్తి స్థాయిలో అమలు

**-- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 2, మే (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేసి ప్రజలకు చేరవేసిందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఒసి మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే పథకాలు చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా పారదర్శకంగా అమలు చేయడం మా బాధ్యత అ న్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి" అని తెలిపారు. అలాగే, ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిదిద్దాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరింత మెరుగైన సేవలు అందించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, లక్సెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కురి రాజేశ్వరి-వెంకట స్వామి గౌడ్, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**






**మంచిర్యాల, 2, మే (ప్రజా జ్యోతి):** నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలుపు మందులు, నకిలీ, నిషేధిత విత్తనాల నియంత్రణపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితుల్లో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సాగు చేసే పంటల దిగుబడికి అవసరమైన మెలకువలను అందించడంతో పాటు ప్రభుత్వం గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. నిషేధిత కలుపు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలపై కూడా రైతులకు వివరించాలని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్ట చర్యలు చేపట్టాలని, విత్తనాలు మరియు క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన రకాల విత్తనా లను మాత్రమే విక్రయించాలని, పంట సాగులో శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, వినియోగం నియంత్రణలో సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గత సంవత్సరంలో నకిలీ విత్తనాల లభ్యత ఆధారంగా నిల్వ ప్రాంతాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యానికి మూలం “పత్రికా స్వేచ్ఛ”

ఆళవందార్ వేణు మాధవ్, సామాజిక విశ్లేషకులు

**మంచిర్యాల, 2,మే (ప్రజా జ్యోతి):**ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం కేవలం ఒక ఆచరణాత్మక వేడుక మాత్రమే కాదు---ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన గంభీరమైన గుర్తింపుదినం. సమాచారం తెలుసుకునే హక్కు, నిజాన్ని వెలికితీయ దం, అధికారాన్ని ప్రశ్నించే హక్కు---ఈ మూడు అంశాలు కలిపే పత్రికా స్వేచ్ఛకు ఆధారం. ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోవడమే అన్నారు. 1991లో ఆఫ్రికాలోని విండ్హోక్ నగరంలో జర్నలిస్టులు స్వేచ్ఛాయుత మీడియా కోసం చేసిన పిలుపు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపింది. దాని ఆధారంగా ఐక్యరాజ్య సమితి 1993లో మే 3ను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటూ మీడియా స్వేచ్ఛ ప్రాముఖ్య తను ప్రపంచానికి గుర్తుచేస్తు న్నారన్నారు.ప్రజాస్వా మ్యంలో మీడియా “నాలుగో స్తంభం”గా పరిగణించ బడుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు మీడియా కూడా సమాజాన్ని సమతు ల్యంగా ఉంచే కీలక శక్తిగా ఉంటుంది. ప్రజలకు సరైన సమాచారం అందించడం, ప్రభుత్వ విధానాలను విశ్లేషించడం, అవినీతిని వెలికితీయడం, బలహీన వర్గాల స్వరంగా నిలవడం మీడియా ప్రధాన బాధ్యతలు. స్వేచ్ఛాయుత మీడియా ఉన్న దేశంలో ప్రజలు సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారన్నారు. అదే సమయంలో మీడియా స్వేచ్ఛ లేకపోతే అజ్ఞానం, భయం, దుర్వినియోగం పెరుగు తాయి. ప్రపంచంలోని అనేక దేశాల్లో జర్నలిస్టులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారు. వారిపై దాడులు, బెదిరింపులు, హత్యలు జరుగుతున్నాయి. కర్ణాటకలో గౌరీ లంకేశ్ హత్య, మహారాష్ట్రలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు శశికాంత్ వారిషే హత్య, ఛత్తీస్‌గఢ్‌లో ముఖేష్ చంద్రకర్ హత్య వంటి ఘటనలు జర్నలిస్టుల భద్రతపై తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయి. అలాగే అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిన ఫ్రీలాన్స్ జర్నలిస్టులు కూడా ఉన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టు లపై దాడులు పెరుగుతు న్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద కార్పొరేట్ సంస్థలు మీడియాపై ప్రభావం చూపడం వల్ల వార్తల స్వతంత్రత దెబ్బతింటోంది. సోషల్ మీడియా విస్తరణతో సమాచారం వేగంగా చేరు తున్నా, అదే సమయంలో ఫేక్ న్యూస్, మిస్ ఇన్ఫర్మేషన్ పెరిగాయి. ఈ పరిస్థితుల్లో నిజమైన జర్నలిజం మరింత బాధ్యతతో వ్యవహరించా ల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) మాటల స్వేచ్ఛను హామీ




ఇస్తుంది. దానిలో భాగంగా పత్రికా స్వేచ్ఛ కూడా ఉంది. అయినప్పటికీ ప్రస్తుత కాలంలో మీడియాపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రాంతీయ, గ్రామీణ జర్నలిస్టులు మరింత ప్రమాదాలను ఎదుర్కొంటు న్నారని, స్వేచ్ఛ ఉన్న చోట బాధ్యత కూడా ఉండాలి. జర్నలిస్టులు పాటించాల్సిన నైతిక ప్రమాణాలు కీలకం. నిజాన్ని నిర్ధారించి మాత్రమే ప్రచారం చేయడం, వాస్తవాలను వక్రీకరించ కపోవడం, సమాజంలో విభేదాలు రేకెత్తించే వార్తలను జాగ్రత్తగా నిర్వహించడం, వ్యక్తిగత గోప్యతను గౌరవించడం అవసరం. సెన్సేషన్ కోసం వార్తలను వక్రీకరించడం మీడియా విశ్వసనీయతను దెబ్బ తీస్తుందన్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా అభివృద్ధితో ప్రతి వ్యక్తి ఒక రిపోర్టర్‌లా మారే పరిస్థితి ఏర్పడింది. ఇది ఒకవైపు అవకాశమైతే మరోవైపు ప్రమాదం కూడా. ఫేక్ న్యూస్ వ్యాప్తిని అరికట్టడం ఒక పెద్ద సవాలు. ఈ నేపథ్యంలో ఫ్యాక్ట్-చెకింగ్ సంస్థలు, బాధ్యతా యుతమైన డిజిటల్ జర్నలిజం మరింత అవసరం అయ్యాయని, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలి. నిజమైన సమాచారాన్ని మాత్రమే నమ్మాలి, ఫేక్ న్యూస్‌ను వ్యాప్తి చేయకూడదు, స్వతంత్ర మీడియాను ప్రోత్సహించాలి, జర్నలిస్టుల భద్రతకు మద్దతు ఇవ్వాలన్నారు. మీడియా స్వేచ్ఛ బలంగా ఉన్న దేశంలోనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది. ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు.

# మహిళా ఉద్యోగుల భద్రతే షి టీమ్ లక్ష్యం

మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ. ఉషారాణి



**మంచిర్యాల, 2,మే (ప్రజా జ్యోతి):**మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన పెంపొందిం చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగను న్నాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ (డీఐజీ) ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఐపీఎస్ పర్యవేక్షణలో, మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్.ఐ. ఉషారాణి ఆధ్వర్యంలో స్థానిక డి మార్ట్ షాపింగ్ మాల్‌లో మహిళా భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, ట్రాఫిక్ నియమాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న టీ-సేఫ్ యాప్ వినియోగంపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు ఫోన్ చేయడం ద్వారా పోలీసులను సంప్రదించ వచ్చని, రామగుండం షిటీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షిటీమ్ నంబర్ 8712659385లను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించిన వారు, ఆన్లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ మహిళా కానిస్టేబుళ్లు వనిత, శ్రీలత, అసిస్టెంట్ స్టోర్ మేనేజర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం సోమయ్యకు కీలక బాధ్యత

జిల్లా సెంటర్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవం

ప్రజా సేవకే అంకితమవుతా: సోమయ్య



**ఆసిఫాబాద్, మే 2:ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సెంటర్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా రెబ్బెన మాజీ జడ్పీటీసీ దుర్గం సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి వద్ద 69 గ్రామాల కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బౌద్ధ బంధువుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. సోమయ్య రాజకీయ అనుభవం, ప్రజా సేవను దృష్టిలో ఉంచుకుని సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ తనను నమ్మి బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కమిటీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నేడు నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 2,మే (ప్రజా జ్యోతి):** మెడికల్ విద్యకు సంబంధించిన నీట్ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ ఒకటి వంద అరవై మూడు బీఎన్ఎస్ఎస్ (సెక్షన్ ఒకటి వంద నలభై నాలుగు) అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు తెలంగాణ మోడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 3,మే తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహించబడ నుంది. పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకుని నిబంధనలు పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అనవసరంగా గుమికూడకుండా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడ రాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మే మూడు తేదీ ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమించిన పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమీక్షలో కలెక్టర్ హరిత

## రైతు భరోసా కింద 221 కోట్లు జమ




**ఆసిఫాబాద్, మే 2:ప్రజా జ్యోతి** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని కలెక్టర్ కె.హరిత స్పష్టం చేశారు.శనివారం సమీకృత కలెక్టరేట్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మట్, ఎం.డేవిడ్, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, గ్రంథాలయ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుళ్ల మంగ, మున్సిపల్ చైర్మన్ మొంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి.అహ్మద్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 24,209 మంది చేయూత పెన్షన్‌దారులకు రూ. 22.50 కోట్లు అందించామన్నారు. 36,179 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రైతు భరోసా కింద 1.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.221 కోట్లు జమ చేశామన్నారు.రైతు బీమా కింద మరణించిన 6,791 మంది రైతు కుటుంబాలకు రూ.36.35 కోట్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 6,957 మందికి రూ.59.38 కోట్ల చెక్కులు ఇచ్చామన్నారు. మొదటి విడతలో 5,029 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 39,223 కుటుంబాలకు రూ.6.27 కోట్లతో, రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ 29,161 కుటుంబాలకు రూ.24.62 కోట్లు జమ చేశామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో 503 పాఠశాలల్లో రూ.163 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, స్కూల్ కిట్లు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి 6 నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్, రహదారి భద్రత, సంక్షేమవారం, డ్రగ్స్ నివారణ కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 4 నుంచి 9 వరకు రైతు వారోత్సవాలకు ప్రజాప్రతి నిధులు, రైతులు హాజరుకావాలని కోరారు. ఇళ్ల గణనలో భాగంగా మే 10 వరకు ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ కలెక్టర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మారుమూల గ్రామాలకు తాగునీరు, రహదారి సౌకర్యాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# బాలికలు స్నేహ వేసవి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ మే :02 ప్రజా జ్యోతి** జిల్లాలోని 15-18 సంవత్సరాలలోపు వయస్సు గల బాలికలు స్నేహా వేసవి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో మే 2 నుండి జూన్ 10 వరకు కౌమార బాలికలు 15-18 సంవత్సరాల లోపు వున్నా బాలికలకు స్నేహ వేసవి శిభిరాల నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయం మరియు క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పన నిర్మాణాత్మక శిక్షణ ప్రణాళిక అమలు పై ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్ తో కలిసి కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ 15-18 సంవ్వత్సరాల లోపు బాలికలకు మండల స్థాయిలో స్నేహ వేసవి శిభిరాలు ఈ నెల 2 నుండి జూన్ 10 వరకు నిర్వహించాలన్నారు. ఈ శిభిరంలో వేసవి కాలంలో విద్యా కొనసాగింపు, ఆరోగ్య సేవల సమన్వయం, బద్రత అవగాహన, జీవన నైపుణ్యాలు, మరియు బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల పై దృష్టి సారించాలన్నారు. మే 2 నుండి జూన్ 10 వరకు రోజు వారి కార్యక్రమాలు ఒకరునొకరు తెలుసుకోవడం, బాల్య వివాహాల నిరోధం, ఆరోగ్య మేలా, అవగాహనా, వ్యక్తి గత అవసరాలు, సవాళ్లు, సురక్షిత గ్రామ ప్రణాళిక, సురక్షిత గ్రామం, సమాజంతో సంభాషణ, ఆర్దిక అవగాహన శారీరక ధారుడ్యం, ఆటలు, విద్యా,కెరీర్, మార్గదర్శనం, సైబర్ భద్రత, స్వతంత్ర ప్రమాణానికై బాలికల శక్తి వంటి కార్యక్రమాలు చేపట్టి బాలికల మనో ధైర్యం పెంచేలా శిక్షణ అందించాలన్నారు. సంబందిత అధికారులు సమన్వయశీతో పని చేసి వేసవి శిభిరాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతి అధికారి ఉమర్ హుస్సేన్, సెర్ఫ్ డి. పి. ఎం, లు రామకృష్ణ యాదగిరి, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం సోమయ్యకు శ్యామ్ నాయక్ సన్మానం

సెంటర్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికపై హర్షం



**ఆసిఫాబాద్, మే 2: ప్రజా జ్యోతి** జిల్లా సెంటర్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ జడ్పీటీసీ దుర్గం సోమయ్యకు శనివారం అభినందన సభ ఘనంగా జరిగింది.ఆసిఫాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ సోమయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సోమయ్య చేసిన కృషి ఆదర్శమని, ఆయన నిబద్ధతకు ఈ పదవి గుర్తింపు అని నాయకులు పేర్కొన్నారు. శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా ఉండి సేవ చేసే వారికే నాయకత్వ అర్హత ఉంటుందని, సోమయ్య ఆ మార్గంలోనే ఉన్నారని అన్నారు.దుర్గం సోమయ్య స్పందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

## నీట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

నిబంధనలు పాటించాలన్న కలెక్టర్

మొబైల్, పెన్ను వద్దు.. అడ్మిట్ కార్డు ముద్దు



**ఆసిఫాబాద్ మే 020 ప్రజా జ్యోతి** ఈ నెల 3న జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు.జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని, 316 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కేంద్రంలోకి అనుమతిస్తామని, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు ఒరిజినల్ ఐడీ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని, అడ్మిట్ కార్డుపై పోస్ట్ కార్డ్ సైజు ఫొటో అతికించి, అదనంగా ఒక పాస్‌పోర్ట్ ఫొటో తేవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్, గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు, చెవిపోగులు, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రావద్దని స్పష్టం చేశారు. వీటిని గుర్తిస్తే కేంద్రంలోకి అనుమ తించబోమని, పరీక్ష గదిలో వీటితో పట్టుబడితే అభ్యర్థిత్వం రద్దుతో పాటు భవిష్యత్ పరీక్షలకు నిషేధం విధిస్తామని హెచ్చరించారు. పారదర్శక వాటర్ బాటిల్‌కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని, పరీక్ష మొత్తం వీడియో రికార్డ్ చేస్తామని తెలిపారు. కేంద్రంలో 22 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు విధుల్లో ఉంటారని పరీక్ష ముగిసే వరకు ఏ అభ్యర్థిని బయటకు పంపబోమని పేర్కొన్నారు. ప్రతి గదిలో 24 మంది విద్యార్థులు ఉంటారని, పత్రిక, మీడియా విలేకరులకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 2, మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పద్మ నాయక్ (ఏసీ) ఫంక్షన్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అధ్యక్షతన జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడే స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన, సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెంచాలని సూచించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవాలని తన కోరికగా తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, నియోజకవర్గ ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 28 స్వయం సహాయక సంఘాలకు 2కోట్ల 46లక్షల రూపాయల చెక్కులు

**అంగవికలాంగులకు3 చెక్రాల స్కూటీల అందజేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ మే 2( ప్రజా జ్యోతి)**ఖానాపూర్ మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమానికి హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ప్రభుత్వం తరుపున వృద్ధ, వికలాంగులకు 3చక్రల వాహనాలు (స్కూటీ)లు 100% సబ్సిడీ కింద పంపిణీ చేశారు. 28 స్వయం సహాయక సంఘాలకు2 రెండు కోట్ల 46లక్షల రుణాల చెక్కును అందజేశారు ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం అన్నారు. రాష్ట్రం లోనే ఖానాపూర్ నియోజక వర్గానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు సదర్మాట్ బ్యారేజి రిపేర్ పనులు కడెం ప్రాజెక్టు రిపేర్, చేస్తూ సకాలంలో రైతులకు నీటి విడుదల చేస్తున్నాం మహిళలకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఏజెన్సీ ప్రాంతంలో పివిటిజి లకు అదనపు ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది దాదాపు నిర్మాణ పూర్తి దశలో ఉన్నాయ్ అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రభుత్వం పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజలు లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటర్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**మహార్ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామన్న నేతలు**



**ఆసిఫాబాద్, మే 2:** ప్రజా జ్యోతి సెంటర్ కమిటీ నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా కేంద్రంలో 69 గ్రామాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, ప్రజల సమక్షంలో అధ్యక్షుడు మసాదే ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా రెబ్బెన మాజీ జడ్పీటీసీ దుర్గం సోమయ్య, అధ్యక్షుడిగా మసాదే ప్రశాంత్, జనరల్ సెక్రటరీగా దుర్గం ప్రశాంత్‌ను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్లుగా చెంద్రీ చంద్రయ్య (బాబాపూర్), విలాస్ కొబ్రగాడే (వాంకిడి), వామన్ చల్లూరి (ఉల్లిపిట్ట), డోంగ్రీ సుబ్బయ్య (రెబ్బెన), డోంగ్రీ ప్రవీణ్ (ఆసిఫాబాద్) నియమితులయ్యారు. కార్యదర్శులుగా జాడి సంతోష్ (బాంబర ), డోంగ్రీ నీలయ్య (తుంగెడ), తక్సండే శంకర్ (ఖమన, వాంకిడి), దుర్గం బుచ్చయ్య (కేరమేరి), దుర్గం రాజయ్య (తిర్యాణి), ట్రెజరర్‌గా అనిల్ దుర్గం, ప్రచార కార్యదర్శిగా వైరాగడే లోహజీ ఎన్నికయ్యారు. సలహాదారులుగా హోక్టు దుర్గం, డా. దుర్గం వాసుదేవ్, రిటైర్డ్ ఎస్ఐ జాడి బాపు, కృష్ణజీ జాడే, డోంగ్రీ రాజు వ్యవహరిస్తారు. సభ్యులుగా జాడి బాపూరావు, దుర్గం శంకరయ్య తదితరులు ఉన్నారు. మహార్ సమాజ సామాజిక, ఆర్థిక, సంక్షేమ అభివృద్ధికి ఈ కార్యవర్గం కృషి చేస్తుందని అధ్యక్షుడు మసాదే ప్రశాంత్, జనరల్ సెక్రటరీ దుర్గం ప్రశాంత్ తెలిపారు. సమాజమంతా ఐక్యమత్యంతో సహకరించాలని వారు కోరారు.

## కిష్టాపూర్ గ్రామంలో వైద్య శిబిరం



**నేరడిగొండ, మే 02 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కిష్టాపూర్ గ్రామంలో సార్వత్రిక టీకా కార్యక్రమం యూనివర్సల్ ఇమ్యూని జేషన్ ప్రోగ్రాం మరియు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా అసంక్రమిత వ్యాధుల ( ఎన్ సి డి ) స్క్రీనింగ్ నిర్వహించి, బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేశారు. వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే, చిన్నపిల్లలకు వేయాల్సిన టీకాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, క్యాన్సర్ నివారణకు తోడ్పడే హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై మహిళలకు మరియు కిశోర బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను ఎలా అరికట్టవచ్చో ఆరోగ్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, సబ్ సెంటర్ ఏఎన్ఎం పవార్ అమ్మిబాయి, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ మరియు ఆశా సోలంకి కమల, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి పర్యటన పై ఏర్పాటుకు సిద్దంగా ఉండాలి.

**జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ మే:02 ప్రజా జ్యోతి** జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడి హెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారుల పర్యటన త్వరలో ఉన్నందున పూర్తీ స్థాయి ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారు తో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఎస్ పి నితికా పంత్ అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ ,యం.డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్ డి ఓ లోకేశ్వర్ రావు, తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ముఖ్య మంత్రి పర్యటన కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రణహిత నది పై బరాజ్ నిర్మాణ ప్రాంతానికి పర్యటించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ అన్నారు. హెలిపాడ్, బాంకేడ్లు, వేదిక, వి ఐ పి, వి వి ఐ పి,గ్యాలరి, అధికారుల పాసులు, మీడియా పాసులు, పారిశుధ్య పనులు త్రాగు నీరు, వి ఐ పి , వి వి ఐ పి లకు త్రాగు నీరు, అల్పాహారం, భోజనాలు, ప్రజలకు త్రాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బంది క్యాంపులతో సిద్దంగా వుండాలని విద్యుత్తు సరఫరా ప్రత్యామ్నాయంగా జనరేటర్ అందుబాటులో వుండేలా చర్యలు పర్యటన ఎలాంటి లోపాలు జరుగకుండా ఏర్పాట్లను సిద్దం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువలి



**నేరడిగొండ మే 02 ( ప్రజాజ్యోతి):**అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకుని నియోజకవర్గానికి విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజాసేవలో ఉంటూనే, విద్యా సంబంధిత విభాగంలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు డాక్టరేట్ రావడం బోథ్ నియోజకవర్గానికే గర్వకారణమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రెడ్డ కమలాకర్ రెడ్డి తనయుడు పూజిత్, సెమ్మిన ఉదయ్, సెమ్మిన వివేక్ కే నర్సింగ్ బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక కర్షకులు ఐక్య మత్యంతో ఏకమై 4, లేబర్ కోడ్స్ ల రద్దుకై ఉద్యమించాలి

పెట్టుబడి వ్యవస్థ, సామ్రాజ్యవాద అధిపత్య తీవ్రమైనదాడులకు వ్యతిరేకంగా

పోరాడుతూ తమ హక్కులను, జీవనోపాధి గౌరవానికి పాటుపడాలి:

సిఐటియు జాతీయ కోశాధికారి సాయి బాబు

**మే 2 సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు సెమినార్ లో జాతీయ కోశాధికారి సాయిబాబుమాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున కార్మిక, కర్షక విధానాలను వ్యతిరేకించాలనీ,8 గంటల పని దినాల కోసం పోరాడాలనీ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ల రద్దుకై ఉద్యమిం చాలనిఅదివాసి హక్కులకై పోరాటాలు చేయాలన్నారు ప్రభుత్వ విధానాలు సంక్షోభపూరిత నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క తీవ్రమైన దాడులకు, సామ్రాజ్య వాద ఆధిపత్య దాడులకు వ్యతిరేకంగా పోరాడుతూ, తమ హక్కులు,జీవనో పాధి గౌరవానికి పాటుడాలని అన్నారు. శ్రామికవర్గ అంతర్జాతీయవాదాన్ని సమర్థిస్తూ, దోపిడీ, వివక్ష, యుద్ధానికి వ్యతిరేకంగా, అలాగే శాంతి, ప్రజా స్వామ్యం అదేవిధంగా మెరుగైన జీవన పరిస్థి తుల కోసం కార్మికులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావాన్ని తెలియ జేస్తు మద్దతు పలికారు. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల సమా ఖ్యల ఉమ్మడి వేదిక కింద గత సంవత్సరంలో రెండు అత్యంత విజయవంత మైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని అన్నారు.ఈ సమ్మెలలో భాగస్వాములైన,దేశ వ్యాప్తంగా అన్ని రంగా లలో నిరంతరాయంగా పోరాటాలను కొనసా గించిన భారత కార్మిక వర్గానికి సిఐటియు అభినందనలు తెలియపరిచామని అన్నారు.దీనికి కొనసాగింపుగా, ఉత్తర భారతదేశంలోని బరౌని, పానిపట్ నుండి గురు గ్రామ్,నోయిడా, ఫరీదా బాద్, సూరత్ వరకు ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో వందలాది ఇతర పారిశ్రా మిక కేంద్రాలలో ప్రతి ఘటన, ధిక్కార పిలుపు మరింత ఉధృతంగా, వీరోచితంగా కొనసాగు తుందని అన్నారు. తెలంగాణ, కర్ణాటకలతో సహా దక్షిణ భారతదేశం లో,స్థిరమైన కనీస వేత నాలు, ఎనిమిది గంటల పనిదినం,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, గౌరవం వంటి కార్మికుల ప్రాథమిక హక్కులు, అర్హతలపై కొనసాగుతున్న దాడికి వ్యతిరేకంగా వేల సంఖ్య లో కాంట్రాక్ట్ కార్మికులు పోరాటానికి దిగారని గుర్తు చేశారు.క్రూరమైన అణచి వేత, అరెస్టులు, అక్రమ నిర్బంధాలు, ప్రభుత్వ బెదిరింపులు ఉన్నప్పటికీ, కార్మికులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని తెలిపారు.కార్మికవర్గం యొక్క పోరాట సంకల్పా న్ని అణచివేయలేరని నిరూపించడం జరిగిందని



అన్నారు. దేశ సంపదను, వనరులను సృష్టిస్తున్న కార్మికుల ప్రాథమిక మానవ హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటా లపై ప్రభుత్వ యంత్రాంగం ప్రయోగిస్తున్న ఫాసిస్టు, నిరంకుశ అణచివేతను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. శ్రామిక ప్రజల ఈ ప్రాథమిక హక్కులపై జరుగుతున్న ఈ దాడులు ప్రస్తుతం ఉన్న చట్టాలను, రాజ్యాంగ నిబంధనలను అహంకారపూరితంగా ఉల్లంఘించడమే. అని అన్నారు. కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోను ప్రభుత్వ యంత్రాంగం సిగ్గులేకుండా ఆయా ప్రభుత్వాలకు విధేయ సేవకుల్లాగా వ్యవహరిస్తూ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.కార్పొరేట్ సంస్థలు కార్మికులను దోచుకోవడాన్ని సమర్ధిస్తూ కార్మికుల పైన దాడులు చేస్తున్నారు.వారికి అండగా నిలబడుతున్న నాయకులను నిర్బంధిస్తు న్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బడా పెట్టు. బడిదారులకు అనుకూలం గా చేస్తున్న ఈ క్రూరమైన దాడికి, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగే ఈ పోరాటాన్ని ముందుకు. నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ, సిఐటియు నాయకు రాలు స్వరూప, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూశన రాజన్న, సిఐటియుజిల్లా కార్యదర్శి రాజేందర్ సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు గెడం టికానంద్,కార్తీక్ కె వి పి ఎస్ జిల్లా కార్య. దర్శి దుర్గం దినకర్. తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దే లక్ష్యం

## కార్మిక, కర్షక ఐక్య పోరాటాలకు సీఐటీయూ పిలుపు

### 8 గంటల పని దినం కోసం ఉద్యమిద్దాం: సాయిబాబు

**–ఆసిఫాబాద్, మే 2: ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఏకం కావాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు అన్నారు.జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని, వాటి రద్దుకై ఉద్యమించాలని స్పష్టం చేశారు. 8 గంటల పని దినం, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రత కోసం పోరాటాలు ఉధృతం చేయాలన్నారు.గత ఏడాది రెండు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు విజయవంతమయ్యాయని, ఉత్తరాదిన పారిశ్రామిక ప్రాంతాల్లో, దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో కాంట్రాక్ట్ కార్మికులు ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అణచివేత,



అరెస్టులను కార్మికులు ధైర్యంగా ఎదుర్కొంటున్నారని అభినందించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయని మండిపడ్డారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణకు, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాన్ని ముందుకు నడిపించాలని కోరారు.సెమినార్‌లో సీఐటీయూ, టీఏజీఎస్, ఐద్వా, డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు భూపాల్, బండారు రవికుమార్, కోట శ్రీనివాస్, నంది పద్మ, స్వరూప, ముంజం ఆనంద్ కుమార్, కూశన రాజన్న, రాజేందర్, క్రిష్ణమాచారి, టికానంద్, కార్తీక్, దుర్గం దినకర్ పాల్గొన్నారు

# సర్పంచుల పక్షాన నిలబడ్డ చైర్మన్

ప్రజా పాలన సభలో ఎమ్మెల్యే విమర్శలకు ధీటుగా సమాధానం

గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన అనిల్



**ఆసిఫాబాద్, మే 2: ప్రజా జ్యోతి** ప్రజా పాలన కార్యక్రమం వేదికగా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి గ్రంథాలయ చైర్మన్ అనిల్ గట్టి కౌంటర్ ఇచ్చారు.గత బీఆర్ఎస్ హయాంలో సర్పంచుల బిల్లులు పెండింగ్‌లో పెట్టి వారిని ఇబ్బంది పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ ఎమ్మెల్యేను నిలదీశారు. మిషన్ భగీరథ పథకం విఫలమ వడం వల్లే తాగునీటి సమస్య తీరలేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తోందని, వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం తగదని అనిల్ హితవు పలికారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రాజకీయాల కోసం వేదికను వాడుకోవద్దని సూచించారు.

# “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” లో నిర్మల్ పట్టణంలో ఘనంగా నియోజకవర్గ స్థాయి సమావేశం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 2 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు తదితర అన్ని అంశాల్లో పేదల ఉన్నతికి పాటుపడుతుందని చెప్పారు. త్వరలోనే మరిన్ని కొత్త పథకాలు ప్రారంభిస్తుందన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని అన్నారు. మున్ముందు ఇదే ఉత్సాహంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరు పాల్గొన్నారు.

# కార్మిక కర్షకులు ఐక్య మత్యంతో ఏకమై 4, లేబర్ కోడ్స్ ల రద్దుకై ఉద్యమించాలి

**పెట్టుబడి వ్యవస్థ, సామ్రాజ్యవాద అధి పత్య తీవ్రమైన దాడు లకు వ్యతిరేకంగా పోరాడుతూ తమ హక్కులను, జీవనోపాధి గౌరవానికి పాటుపడాలి:బి సిఐటియు జాతీయ కోశాధికారి సాయి బాబు**

**మే 2 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు సెమినార్ లో జాతీయ కోశాధికారి సాయిబాబుమాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున కార్మిక, కర్షక విధానాలను వ్యతిరేకించాలనీ 8 గంటల పని దినాల కోసం పోరాడాలనీ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ల రద్దుకై ఉద్యమిం చాలనిఅదివాసి హక్కులకై పోరాటాలుచేయాలన్నారు ప్రభుత్వ విధానాలు సంక్షోభపూరిత నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క తీవ్రమైన దాడులకు, సామ్రాజ్య వాద ఆధిపత్య దాడులకు వ్యతిరేకంగా పోరాడుతూ, తమ హక్కులు,జీవనో పాధి గౌరవానికి పాటుడాలని అన్నారు. శ్రామికవర్గ అంతర్జాతీయవాదాన్ని సమర్థిస్తూ, దోపిడీ, వివక్ష, యుద్ధానికి వ్యతిరేకంగా, అలాగే శాంతి, ప్రజా స్వామ్యం అదేవిధంగా మెరుగైన జీవన పరిస్థి తుల కోసం కార్మికులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావాన్ని తెలియజేస్తు మద్దతు పలికారు. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర రంగాల సమా ఖ్యల ఉమ్మడి వేదిక కింద గత సంవత్సరంలో రెండు అత్యంత విజయవంత మైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని అన్నారు.ఈ సమ్మేలలో భాగస్వాములైన,దేశ వ్యాప్తంగా అన్ని రంగాలలో నిరంతరాయంగా పోరాటాలను కొనసా గించిన భారత కార్మిక వర్గానికి సిఐటియు అభినందనలు తెలియపరిచామని అన్నారు.దీనికి కొనసాగింపుగా, ఉత్తర భారతదేశంలోని బరౌని, పానిపట్ నుండి గురు గ్రామ్,నోయిడా, ఫరీదా బాద్, సూరత్ వరకు ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో వందలాది ఇతర పారిశ్రా మిక కేంద్రాలలో ప్రతి ఘటన, ధిక్కార పిలుపు మరింత ఉధృతంగా, వీరోచితంగా కొనసాగు తుందని అన్నారు. తెలంగాణ, కర్ణాటకలతో సహా దక్షిణ భారతదేశం లో,స్థిరమైన కనీస వేత నాలు, ఎనిమిది గంటల పనిదినం,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, గౌరవం వంటి కార్మికుల ప్రాథమిక హక్కులు, అర్హతలపై కొనసాగుతున్న దాడికి వ్యతిరేకంగా వేల సంఖ్య లో కాంట్రాక్ట్ కార్మికులు పోరాటానికి దిగారని గుర్తు చేశారు.క్రూరమైన అణచి వేత, అరెస్టులు, అక్రమ నిర్బంధాలు, ప్రభుత్వ బెదిరింపులు ఉన్నప్పటికీ, కార్మికులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని తెలిపారు.కార్మికవర్గం యొక్క పోరాట సంకల్పాన్ని అణచివేయలేరని నిరూపించడం జరిగిందని అన్నారు.



దేశ సంపదను, వనరులను సృష్టిస్తున్న కార్మికుల ప్రాథమిక మానవ హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటా లపై ప్రభుత్వ యంత్రాంగం ప్రయోగిస్తున్న ఫాసిస్టు, నిరంకుశ అణచివేతను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. శ్రామిక ప్రజల ఈ ప్రాథమిక హక్కులపై జరుగుతున్న ఈ దాడులు ప్రస్తుతం ఉన్న చట్టాలను, రాజ్యాంగ నిబంధనలను అహంకార పూరితంగా ఉల్లంఘించడమే. అని అన్నారు. కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోను ప్రభుత్వ యంత్రాంగం సిగ్గులేకుండా ఆయా ప్రభుత్వాలకు విధేయ సేవకుల్లాగా వ్యవహరిస్తూ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.కార్పొరేట్ సంస్థలు కార్మికులను దోచుకోవడాన్ని సమర్థిస్తూ కార్మికుల పైన దాడులు చేస్తున్నారు.వారికి అండగా నిలబడుతున్న నాయకులను నిర్బంధిస్తు న్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బడా పెట్టు. బడిదారులకు అనుకూలంగా చేస్తున్న ఈ క్రూరమైన దాడికి, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగే ఈ పోరాటాన్ని ముందుకు. నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ, సిఐటియు నాయకు రాలు స్వరూప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూశన రాజన్న, సిఐటియుజిల్లా కార్యదర్శి రాజేందర్ సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్,కార్తీక్ కె వి పి ఎస్ జిల్లా కార్య. దర్శిదుర్గం దినకర్. తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన బీర్ నంది

హై స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన కలెక్టర్, ఎమ్మెల్యే లచే ప్రశంస

**ఖానాపూర్ మే 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని బిర్నంది గ్రామానికి చెందిన హై స్కూల్ విద్యార్థినిలు బంజారా పాట నృత్యంతో అలరించారు సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో కోసమెరుపుల ఈ నృత్య ప్రదర్శన ఆకట్టుకొని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా స్థానిక శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ ఆ గ్రామ సర్పంచ్ నవీన్ యాదవ్ హైస్కూల్ హెచ్ఎం జి ఎల్వీ ప్రసాద్ ఏం ప్రకాష్ బహుమతి అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్



ఎంపీడీవో రాథోడ్ రాధా పాటు బిర్ నంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మనిర్భర్ కార్యక్రమంలో పాల్గొన్న ఉట్నూరు సర్పంచ్



**ఉట్నూర్, మే 2 (ప్రజాజ్యోతి )** పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో నిర్వహించిన ఆత్మ నిర్భర్ పై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆహ్వానం రావడంతో ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ ఈవో శంకర్, పాల్గొన్నారని తెలిపారు. అదిలాబాద్ జిల్లా నుండి ఉట్నూర్ సర్పంచ్ కు అవకాశం ఇవ్వడం పై ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చట్టాలపై పంచాయతీల నిర్వహణపై ఎంతో అవగాహన కల్పించాలని సర్పంచ్ పేర్కొన్నారు.

## దంతన్ పెల్లి లో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



**ఉట్నూర్,మే 2 (ప్రజాజ్యోతి )**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99వ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉట్నూర్ మండలంలోని దంతన్ పెల్లి చిల్డ్రన్స్ ప్రొడెక్షన్, డ్రగ్స్ పదార్థాలపై ఐసీడీఎస్, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ పాల్గొన్నసర్పంచ్ అంకవ్వ, ఉప సర్పంచ్ మహ్మద్ ముబీన్ పిల్లల భద్రతా సంరక్షణ మత్తు పదార్థాల వినియోగంపై కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకవ్వ, ఉపసర్పంచ్ మొహమ్మద్ ముబీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ, పంచాయితీ పోలీస్ అధికారి, చిల్డ్రన్ ప్రొటెక్స్ ఆదిలాబాద్ జిల్లా సభ్యులు వివో సంఘ నాయకురాలు, ఐకెపి సీసీలు అంగన్వాడీలు టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పిఓ ను కలిసిన జీసీసీ డి ఎం ఉద్యోగులు



**ఉట్నూర్, మే 2( ప్రజాజ్యోతి )** ఉట్నూర్ ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంద మకరంద్ కు శుక్రవారం రాత్రి ఉట్నూర్ గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ జిసిసి ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ జీసీసీ సంస్థ అభివృద్ధికి సహకరిస్తానని, సిబ్బంది క్షేత్ర స్థాయిలో బాధ్యతగా పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారాచంద్, మేనేజర్లు రమేష్, ఇస్తారి, లక్ష్మణ్ సిబ్బంది లింబారావు, గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకారం



**ఆదిలాబాద్ బ్యూరో, మే 2 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్‌గా నియ మితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి నేడు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అధికారులు ఆయనతో బాధ్యతలు స్వీకరింపజేసిన అనంతరం, వేద పండితుల మంత్రోచ్ఛర ణల మధ్య కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీకాంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, నా చిన్న ప్రయత్నం చేసినా కూడా ఆవిషయాన్ని గ్రామ పంచాయతీలకు, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి, టీపీ సీసీ అధ్యక్షులు మహేష్ కు మార్ గౌడ్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మెద నా గేశ్వర్ రావుకి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి, ప్రభుత్వ సలహాదారు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేముల నరేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి పనిచేస్తానని, రైతులకు మెరు గైన సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆయన పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వివిధ రైతు లు,కుల రాజకీయ సంఘాల నాయకులు, రైతులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డిని శాలువాలుతో, పుష్పగుచ్ఛాలతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.

## పంట మార్పిడి పద్ధతిని పాటించాలి

-శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ కుమార్

-ఏఈఓ శ్యాంసుందర్ రెడ్డి



**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** మండలం లోని మర్లపెల్లి గ్రామం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే అవగాహన కార్యక్రమాన్ని రైతులకు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ కుమార్ శ్యాంసుందర్ రెడ్డిలు మాట్లాడుతూ పంటల మార్పిడి పద్ధతిని పాటించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతిసారి ఒకే రకమైన పంటను కాకుండా తరచూ పంటలను మార్పిడి పద్ధతిని పాటించడం మూలంగా అధిక దిగుబడులను సాధించవచ్చు అని తెలిపారు. అలాగే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సేంద్రియ పద్ధతిలో సాగు ఎంతో మేలు ఉంటుందని చెప్పారు. సాగునీటిని వృథా చేయకుండా వచ్చే భవిష్యత్తు తరాలకు నీటిని అందించాల్సిన అవసరం ప్రతి ఒక్క రైతుపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ షీలా బాయ్, ఉపసర్పంచ్ రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ సర్పంచ్ సహకారంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు



**ఉట్నూర్, మే 2 (ప్రజాజ్యోతి )**ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి లోని దేవ నగర్ లో కాలనీ వాసులకు శుద్ధ జల నీళ్లు తాగించేందుకు ఉట్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ సహకారం తో ఆర్ పి జి ఫౌండేషన్ ద్వారా ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ను శనివారం హార్టికల్చర్ జిల్లా అధికారి నర్సయ్య, హెడ్ సొసైటీ వ్యవస్థాపకులు జాదవ్ శ్రీకాంత్ ప్రారంభించారు. గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉండటం తో దేవ నగర్ కాలనీ వాసులు సర్పంచ్ జాదవ్ అనిత శ్రీనివాస్ దృష్టి కి తీసుకువెళ్ళిన నెల రోజులలోపే వారు ప్రత్యేక కృషి చేసి ఆర్పిజి ఫౌండేషన్ వాళ్ళ తో మాట్లాడి ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కి కృషి చేయడం జరిగిందని సర్పంచ్ జాదవ్ అనిత శ్రీనివాస్ తెలిపారు. నూతన వాటర్ ప్లాంట్ త్వరగా ఏర్పాటు చేసి శుద్ధ జలం కాలనీవాసులకు తాగునీరు అందించిన ఉట్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కు దేవనగర్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ సొసైటీ సభ్యులు నాయకులు దేవా నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మలమల మండుతున్న ఎండలు ఉపాధి కూలీల ఆవేదన



**నేరడిగొండ, మే 02 (ప్రజాజ్యోతి):**నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గోండు గూడలో ఉపాధి హామీ కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. గత కొన్ని రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో, ఎండ తీవ్రతకు తాళలేక కూలీలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. సుమారు 20 మందికి పైగా కూలీలు వడదెబ్బ తగిలి జ్వరాల బారిన పడటం ఇప్పుడు స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది.

**మందులకే సరిపోతున్న కూలీ డబ్బులు:**

కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులు కాస్తా ఆస్పత్రి ఖర్చులకే సరిపోతున్నాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగిలి మంచాన పడుతున్నామని, దీనివల్ల ఉపాధి కోల్పోవడమే కాకుండా ఆర్థికంగా కూడా చితికి పోతున్నామని వారు వాపోతున్నారు. ఈ సందర్భంగా లింగట్ల వార్డు సభ్యులు సిడం సంతోష్, జాదవ్ గణేష్‌తో కలిసి కూలీలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఉదయం ఎండ ముదరక ముందే పని ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే పని సమయాన్ని కేటాయించాలని, తద్వారా కూలీల ప్రాణాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రం ఆనంద్ రావు, సిడం రాం పల్కు, పెందురు భూమన్న, సీతాబాయి, పెందూరు గంగాదేవి, శిరం దేవ్ బాయ్‌తో పాటు అధిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పనివేళల్లో మార్పులు చేయాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కరీం ను క పరామర్శించిన డిసిసి సుగుణక్క దంపతులు

**ఉట్నూర్ రూరల్, మే 2 (ప్రజాజ్యోతి )**ఉట్నూర్ సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, భుజంగరావు దంపతులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆమె శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సయ్యద్ కరీం నివాసా నికి వెళ్లి, ఆయనను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించా రు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ప్రాంత పలు గ్రామాల్లో ఎక్సైజ్ దాడులు అక్రమసార స్వాధీనం





**ఖానాపూర్ మే 2( ప్రజా జ్యోతి)** జిల్లా మద్యనిషేధ ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్ ఆదేశాల మేరకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదిలాబాద్, డీటీఎఫ్ నిర్మల్ నిర్మల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలిసి ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ తండా, బావాపూర్, సత్తనపల్లి చందునాయక్ తండా ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజామున అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు సీఐ రంగస్వామి తెలిపారు. ఈ దాడుల్లో సింగాపూర్ తండాలో 5 లీటర్ల నాటు సారా, 200 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ముద్దాయి లావుడ్య రూప్లా పై కేసు నమోదు చేశారు. అనంతరం రాజూర శివారులో 1200 లీటర్ల బెల్లం పానకం, 2 నాటు సారా బాటిళ్లు స్వాధీనం చేసుకొని నిందితుల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చందునాయక్ తండాలో నిర్వహించిన దాడుల్లో 5 లీటర్ల నాటు సారా, 500 లీటర్ల బెల్లం పానకం, 50 కిలోల నల్ల బెల్లం, 10 కిలోల అలమ్ ఒక నాటు సారా తయారీ బట్టి స్వాధీనం చేసుకొని ముద్దాయి లావుడ్య సీతాబాయి పై కేసు నమోదు చేశారు. విచారణలో ఈ ముడి సరుకులు ఖానాపూర్‌లోని ఓ కిరాణా షాప్ నుంచి తెచ్చుకుంటున్నట్లు వెల్లడించడంతో, ఆ దుకాణంపై దాడి చేసి 240 కిలోల నల్ల బెల్లం, 20 కిలోల అలమ్ స్వాధీనం చేసుకొని సంబంధితులైన వ్యక్తుల పై కేసులు నమోదు చేశారు. మొత్తంగా ఈ దాడుల్లో 4 కేసులు నమోదు చేసి, 4 మందిని అరెస్ట్ చేశారు. అలాగే 10 లీటర్ల నాటు సారా, 1900 లీటర్ల బెల్లం పానకం, 290 కిలోల నల్ల బెల్లం, 30 కిలోల అలమ్ స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో సీఐ రంగస్వామి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్, ఎస్సై అభిషేకర్, డీటీఎఫ్ ఎస్సై సింధు తదితర సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ గుడుంబా తయారీ విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

# అతి వలకు రక్షణగా “షీ టీం”

**ప్రతిరోజు ఆకతాయిల కై హా ట్స్ స్పాట్ లలో ఆకస్మిక తని ఖీలు**

**నెలలో 5 బాల్యవివాహాల నిలిపివేత**

**పాఠశాల, కళాశాల విద్యార్థి నిలకు సైబర్ క్రైమ్, మహిళల వేధింపులపై 64 ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలు**

**మహిళలు ఎలాంటి అత్యవ సర పరిస్థితి లోనైనా డయల్ 100 లేదా 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చు**

**నెల రోజులలో 40 ఈ పెట్టి, 3 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు**

**జిల్లా వ్యాప్తంగా 50 ఆకతాయి లకు కౌన్సిలింగ్**

**“షీ టీం” నెలరోజుల నివేదిక విడుదల**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**




**ఆదిలాబాద్ బ్యూరో,మే 2 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అతి వలకు అండగా ఆదిలా బాద్ షీ టీం బృందం 24 గంటలు సేవలంది స్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ ముఖ్యకా ర్యాలయం నందు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదిలాబాద్ షీ టీం బృందంచే నిర్వహించ బడుతున్న నెలరోజుల నెల వారి నివేదికను విడుదల చేశారు. గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందానికి 59 ఫిర్యాదులు అందాయి. షీ టీం ద్వారా 50 సందర్భాలలో కౌన్సిలింగ్ కా ర్యక్రమాల ద్వారా మహిళలకు సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా “పోలీసు అక్క” అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ ద్వారా మోస పోతున్న సంఘటనలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 130 హాట్స్ స్పాట్ లను ఆకస్మికంగా తని ఖీచేస్తూ మహిళల వేధింపుల ను అరికట్టడానికి తమ వంతు పాత్రను ఆదిలాబాద్ షీ టీమ్ బృందం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాట్స్ స్పాట్ లో తనిఖీ సందర్భంగా 55 రెడ్ హ్యాం డెడ్ వ్యక్తులను పట్టుకొని కౌన్సెలింగ్ ద్వారా, 40 ఈ పెట్టి కేసుల ద్వారా అరికట్టడం జరి గిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో షీ టీం పై నమ్మకంతో “పోలీసు అక్కా” అనే కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థినిలు, బాధితులు స్వయంగా సమాచారం అందిస్తూ ఉండడంతో 5 బాల్య వివాహాలను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3 ఎఫ్ ఐ ఆర్ కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా షీటీం బృంద సభ్యులకు అతివలు మోసపో తున్న, బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూతదుపరి ప్రేమవి ఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ,వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని, వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించ కుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా “షీ టీం” బృందం ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు సేవలంది స్తుందని దీనికి తోడు జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభ మైంద ని తెలిపారు. షీటీం బృందాన్ని సంప్రదించాలంటే డయల్ 100 లేదా 8712659953 నంబర్ కు సంప్రదించ వచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యా ర్థులు సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, సో షల్ మీడియా లో ఉన్న వ్యక్తి గత సమాచారాన్ని ఇతరుల కు చేరకుండా నూతన పరిజ్ఞా నాన్ని వినియోగించుకోవా లని సూచించారు. దాదాపు నెల రోజుల విడుదల 51 గ్రామాల ను సందర్శించి మహిళను చై తన్య పరుస్తూ, సోషల్ మీడి యాలో మోసపోకుండా తగు జాగ్రత్తలను చేపడుతుంది. షీ టీం బృంద సభ్యులు బి సుశీల, వాణిశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమావేశ ఏర్పాట్లలో విఫలమైన అధికారులు

-నేలపై కూర్చున్న మహిళలు

-పట్టించుకోని నాయకుల వైనం

-కుర్చీలకు కరువు-మహిళల గుండెలకు బరువు

-ఊసే లేని సమస్యల ప్రస్తావన

-చెక్కులకే పరిమితమైన సమావేశం

-ప్రజా ప్రభుత్వ లక్ష్యానికి దూరంగా సమావేశం

-దాహంతో అల్లాడిన జనం

-తాగడానికి గ్లాసులు లేక ఇబ్బంది పడిన ప్రజలు



**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించిన అధికారులు ఏర్పాట్ల విషయంలో విఫలం చెందారనే అభిప్రాయం సమావేశానికి వచ్చిన వారిలో వ్యక్తమైంది. చాలా మంది కుర్చీలు దొరకక సమావేశం ముగిసే వరకు నిలబడాల్సి వచ్చింది. కొంతమంది మహిళలు కుర్చీలు దొరకక నేలపైన కూర్చున్నారు. పాత్రికేయులకు కేటాయించిన కుర్చీలలో సమావేశానికి హాజరైన వారు కూర్చుండడంతో పాత్రికేయులు నిలబడాల్సివచ్చింది. పలువురు పాత్రికేయులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ముఖ్యంగా తాగడానికి గ్లాసులు లేక దాహంతో అల్లాడిపోయిన జనం, తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించిన అధికారులు, ఇంత మండే ఎండలో సమావేశానికి వస్తే తమకు పట్టించుకున్న నాథుడే కరువయ్యారని వాపోయిన ప్రజలు. కూర్చోవడానికి కుర్చీలు తాగడానికి నీళ్లు సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో తలలు పట్టుకుంటూ చివరకు ప్రజలు వెనుతిరిగారు. కొసమెరుపు ఏమిటంటే నాయకుల ముందే నేలపై మహిళలు కూర్చున్న పట్టించుకోని నాయకుల వైనం. మొత్తానికి సమావేశానికి వచ్చిన వారు సౌకర్యాల ఏర్పాట్లపై తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు.

# గంజాయి సాగుకు దూరంగా ఉండాలి





-మాదక ద్రవ్యాల రహిత ప్రాంతంగా మార్చుకుందాం

-యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి

-తల్లిదండ్రుల కలలను నిజం చేయండి

-యువత తమ లక్ష్యాలపై గురి ఉంచాలి

-సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

-ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** గంజాయిని సాగుకు దూరంగా ఉండాలని చట్టరీత్యా నేరమని అటువంటి పంటలను పండించవద్దని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం బోథ్ మండలంలోని పొచ్చెర ఫ్యాక్టరీ దగ్గర గల సాయి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ నగేష్ తో పాటు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంకు సంబంధించిన ప్రతి సమస్యను పరిస్కరించే విధంగా తను కృషి చేస్తున్నాని అన్నారు. బోథ్ మండలంలో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని త్వరలోనే పొచ్చెర ఫ్యాక్టరీ సమీపాన ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బోథ్ ప్రాంతంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం వ్యవసాయ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని రైతులకు నాణ్యమైన కరెంట్ ను అందించేందుకు వీలుగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఆయా కుటుంబాలు ప్రగతి పథంలోకి వస్తాయని అన్నారు. బోథ్ లో త్వరలోనే నూతన ఆసుపత్రి అందుబాటులో తెస్తామని, డాక్టర్ల కొరత లేకుండా చూస్తామని అన్నారు. ప్రజా సంక్షేమంను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు ఇస్తున్న రేషన్ బియ్యంను దళారులకు అమ్ముకోవద్దని, అవి ఆరోగ్యానికి మంచివని అన్నారు. ప్రభుత్వంతో కొట్లాడి నియోజకవర్గంకు ఎక్కువ మొత్తంలో ఇళ్లను మంజూరు అయ్యేలా చూస్తున్నానని త్వరలోనే మరిన్ని ఇళ్లు మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు అంతరాయం లేకుండా ఇసుకను పంపిణీ చేయాలని ప్రభుత్వంను కోరారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించాడు. మహిళలు స్వయం సహాయక సంఘాలు ద్వారా ప్రయోజనం పొంది కుటుంబ ఆర్థిక స్థితి గతులను మెరుగుపర్చుకోవాలని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు ఐతే తల్లిదండ్రులకు వారు భారంగా మారుతారని అన్నారు. ఈ ఏడాది బోథ్ నియోజకవర్గంలో జొన్న దిగుబడి బాగా వచ్చినందున జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ ఈ సమావేశంలో తీర్మానించారు. అనంతరం బోథ్ నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల 439 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్ లతో పాటు బోథ్ మండలంకు చెందిన 235 మంది లబ్ది దారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతిధులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పంటల కొనుగోలు ప్రణాళిక ప్రకారం చేపడుతుంది

ప్రజా ప్రభుత్వం ఉండగా- అన్నదాతలకు అండగా రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ పార్టీ

-పంట కొనుగోలు చెల్లింపులలో పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం

-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లు ఉనికి కోసం ఆరాటం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రాజకీయానికి కోసం, మీడియాలో కనబడటం కోసమే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆరాటపడుతున్నారని, రైతులపై వారికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అలాగే పక్కా ప్రణాళిక ప్రకారం కంది, శనగలు, మొక్కజొన్న, , జొన్నల కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, చేయడమే కాకుండా వంట డబ్బుల చెల్లింపులు కూడా పారదర్శకంగా ఉన్నాయని తెలిపారు. ప్రకృతి కోపానికి అగ్ని ప్రమాదం వల్ల పంట నష్టం జరిగిన రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని నిన్న ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించిన విషయం అందరికీ తెలిసేనని అది జీర్ణించుకోలేక ఆరోపణలు ప్రజా ప్రభుత్వం పై చేస్తున్నారని విమర్శించారు. రాజకీయా ఉనికి కోసం రైతులను రోడ్లమీదకి తీసుకువస్తున్నారని, రైతులందరూ తమ పంటను కోత, శుద్ధి చేసే దశలో ఉన్నారని మార్కెట్ యార్డులలో మొక్కజొన్నలు కొనుగోలు నడుస్తున్న సందర్భంలో ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులను ఇరకాటంలో పెట్టడానికి చిన్నచిన్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతు ఇది తమ విజయం గా చెప్పుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చివరి గింజ వరకు కొనడానికి సిద్ధంగా ఉందని వీరి మాటలు నమ్మడానికి రైతులు ఎవరు సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్ పాల్గొన్నారు.

# శనగలు, జొన్నలు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు

## బేలా, జైనథ్ జాతీయ రహదారిపై రైతులతో రాస్తారోకో



**ఆదిలాబాద్ బ్యూరో, మే 2 (ప్రజా జ్యోతి)**శనగల తో పాటు జొన్న లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. జై నథ్, బేల మండలాలలో జా తీయ రహదారులను శనివారం రైతులు ధర్నా, రాస్తారో కోచేస్తూ రహాదారి నిదిగ్బందిం చగా రైతుల పక్షాన బిఆర్ ఎస్ పార్టీ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొ న్నారు. జాతీయ రహదారి మందగడ ఎక్స్ రోడ్డు వద్ద రా స్తారోకో చేపట్టి వాహనాలను నిలిపివేశారు. మరోవైపు బేలా మండలం కొబ్బాయి సిర్సన్న జాతీయ రహదారిపై రాస్తారో కో చేపట్టగా మాజీ మంత్రి జోగురామన్న పాల్గొని రైతులకు మద్దత్తుగా నిరసన చేపట్టారు. బేల మండలంలోని అం త ర్రాష్ట్ర రహదారిని రాకపోక లను నిలిపివేశారు. రోడ్డు కు ఇరు వైపులా పెద్ద ఎత్తున వా హనాలు నిలిచి పోయాయి. మాజీ మంత్రి జోగు రామన్న గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో రైతుల ను తీవ్ర ఇబ్బందులకు గురిచే స్తున్నాయని మండిపడ్డారు. రైతులు పండించిన ప్రతి గింజ కొలుగోలు నుండి, అమ్ము కునే వరకు రైతులపై అనేక షరతులు విధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నా రు. గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతులపై ఎలాంటి ఆంక్షలు లే కుండా, నిబంధనలు లేకుండా రైతులు పండించిన ప్రతి గింజ ను కొనుగోలు చేయడమే కా కుండా రైతులను పూర్తిగా ఆ దుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడ్డాక రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులు, ఆత్మ హత్యలు చేసుకునేలా ప్రేరేపిం చడం తగదన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, రైతులకు మ ద్దతుగా ఉండాల్సింది పోయివారి స్వలాభాలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగు తుందన్నారు. పంటల కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ఎంపీ ఎమ్మెల్యే అధికారులతో, కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలపై ఒత్తిడి పెంచడం లో క విఫలమవుతున్నారు. అన్నారు. రైతులపై తీవ్ర భారా న్ని నెట్టు తున్నారని అన్నారు. రైతు కుటుంబాలను సైతం ఇ బ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు లు పండించిన ప్రతి గింజను కొనే వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన సంపూర్ణ మద్ద తుని తెలుపుతూ నిరసన, ఆందోళ కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను జోగు రామన్న హెచ్చరించారు.

## జిల్లాకే తల మాణికం మస్కాపూర్ హైస్కూల్లో 87మంది "పది "విద్యార్థులకు సన్మానం

సర్పంచ్ దొనికని లక్ష్మీ దయానంద్




**ఖానాపూర్ మే 2(ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లాకే మస్కాపూర్ హైస్కూల్ తలమానికమని ప్రతి ఏటా విద్యార్థులు చదువులో తమ ప్రతిభ పాటవాలను కనబరుస్తూ పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం సంతోషకరమని మస్కాపూర్ సర్పంచ్ దోనికిని లక్ష్మి దయానంద్ అన్నారు పి.ఎం. శ్రీ జడ్పిఎస్ఎస్ మాస్కాపూర్‌లో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 500 మార్కులకు పైగా సాధించిన మొత్తం 87 మంది విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో మెలగాలని అన్నారు అనంతరం విద్యార్థులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనకిని దయానంద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు నాయక్ పిడి షేక్ ఇమ్రాన్ ఉపసర్పంచ్ దొనికేని వెంకటేష్ వార్డు సభ్యులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారుపాఠశాల ప్రధానోపాధ్యా యులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయ ఉపాధ్యాయులను తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు వన్నె తేవాలని శ్రీనివాస్ కోరారు

## ప్రజా సేవలో డాక్టరెట్ పొందిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని స న్మానించిన మాజీ మంత్రి







**ఆదిలాబాద్ బ్యూరో, మే 2 (ప్రజా జ్యోతి)** ప్రజాసేవలో అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మాజీ మంత్రిజోగు రామన్న ఘనంగా సన్మా నించారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తాను చేస్తున్న ప్రజా సేవకీ అమెరికన్ యూనివర్సిటీ గుర్తించి ప్ర జాసేవలో డాక్టరెట్ అందించడం ఇన్నాళ్లు వారు చేసిన సే వకు దక్కిన గౌరవం అని అన్నారు. అనిల్ జాదవ్ ప్రజా సేవలు మరిన్ని అందించి, ప్రజా సేవకు అంకితమై మరిన్ని ఉత్తమ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

## ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్



**ఆదిలాబాద్ బ్యూరో,మే 2, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ గౌడ్ శనివారం ఆదిలాబాద్‌లోని నివాసంలో ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ ని కలిసి ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ నూత నంగా వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

## మహారాష్ట్ర కిన్వట్ ఎమ్మెల్యే కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గోడం నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 2 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ మహారా ష్ట్ర లోని కిన్వట్ శాసన సభ్యు లు భీమ్‌రావు కెరామ్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీని వారు సాధారంగా ఆ హ్వానించి సత్కరించారు. ఆయన తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, జి.విరమణ, రాజేష్ బోరే రవీందర్, వామన్ రావు, గిత్తే పటేల్ స్థానిక బిజెపి నా యకులు తదితరులు పాల్గొ న్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**హనుమకొండ :** మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 04,వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి ) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.

# నీట్ (యుజి) పరీక్షల సందర్భంగా పట్టణంలో 163 బి ఎ న్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

పరీక్షకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

పట్టణంలో ఏడు సెంటర్ల లో నిర్వహించనున్న పరీక్ష

విద్యార్థులు సరైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో,మే 2, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో మే 3 న నిర్వహించబడనున్న నీట్ (యుజి)--2026 ప్రవేశ పరీక్ష ల నేపథ్యంలో పరీక్షలు ప్రశాం తంగా, పారదర్శకంగా సాగేం దుకు పట్టణంలో సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ (144 సెక్షన్ ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా, శాంతి భద్రతల పరిర క్షణకు కఠిన చర్యలు తీసుకుం టున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష రోజు ఆదివారము మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 7:00 గం టల వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మేరకు ప రీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండటం పూర్తిగా నిషేధమని, అలాగే సభలు, సమావేశాలు, ర్యాలీలు, దర్నాలు నిర్వహించ రాదని ఎస్పీ తెలిపారు. మైకులు, డీజేలు వినియోగంపై కూడా పూర్తి ని షేధం విధించినట్లు చెప్పారు. పరీక్షల సమయాల్లో ఇంటర్నె ట్ సెంటర్లు, జిరాక్స్ కేంద్రాలు, స్టేషనరీ దుకాణాలు తాత్కా లికంగా మూసివేయాలని ఆదే శాలు జారీ చేసినట్లు వెల్లడించారు. పట్టణంలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఉండగా, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో నిరంతర పోలీస్ పెట్రోలింగ్ బృందాలను నియ మించినట్లు చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు, అలాగే నిఘా బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్య వేక్షిస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తు వులను అనుమ తించరని, వాచ్‌లు, పెన్నులను అనుమ తించారని తెలిపారు విద్యార్థులు నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా '99 రోజుల ప్రణాళిక'ను అమలు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది

ఎ మ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ బ్యూరో,మే 2 (ప్రజా జ్యోతి)**ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన "ప్రజా పాల న – ప్రగతి ప్రణాళిక" (99 రో జుల కార్యాచరణ ప్రణాళిక) క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ జిల్లా కలె క్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం స్థాని క ఎస్టీయూ భవనంలో నిర్వ హించిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన ము ఖ్య అతిథిగా హాజరై కార్యక్ర మాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల సాం స్కృతిక ప్రదర్శనలు ఆహ్వాని తులను అలరించాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుండి అందిన ప్రతి దరఖాస్తును నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించి నాకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలనలో పారదర్శకత పెంచేందుకు దరఖాస్తుల స్థితిగతులను ఎప్ప టికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డే ట్ చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని తా గునీరు, విద్యుత్, రహదారుల మరమ్మత్తులకు ప్రాధాన్యతనిస్తూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా పనులను పూర్తి చే యాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందు తున్నాయా లేదా అని తెలు సుకోవడానికి యంత్రాంగం నిరంతరం క్షేత్ర స్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోం దని, "ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సా గుతోందని అన్నారు. ఇందులో భాగంగా గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయిం చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. అనంతరం చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ గ్రామపంచాయితీల సర్పంచ్ లకు సర్టిఫి కెట్లను, పలువురు లబ్దిదారు లకు కల్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ చెక్కులను, రైతులకు కూరగాయల కిట్ లను కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. డ్రగ్స్ అవేర్నెస్ డ్రైవ్ లో భా గంగా డ్రగ్స్ నిషేధంకు సంబందించిన పోస్టర్ ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించి, అనంత రం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించా రు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, టి జి ఎస్సి పి సి ఆర్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, అదనపు ఎస్పీ సు రేందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ మనోహర్ రావు, డీపీఓ రమేష్, అదనపు డీ ఎంహెచ్ఓ డాక్టర్ సాధన, ము న్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు, ప్రజ లు, తదితరులు పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్ల పేరిట సైబర్ మోసాలు

నలుగురు అరెస్ట్

వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ వన్ టౌన్ సీఐ బి. సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 2, (ప్రజా జ్యోతి)** అస మహమ్మద్ (43) ఎ/శీ ష మీం మొహమ్మద్, వృత్తి: మొ బైల్ ఫోన్ వ్యాపారం, నివాసం: చర్తావల్, ముజఫర్నగ ర్, ఉత్తర ప్రదేశ్. అర్షాద్ (26) ఎ/శీ యాసీన్, వృత్తి: పాత ఫోన్ల వ్యాపారం, నివాసం: చర్తావల్, ముజఫర్నగర్, ఉత్తర ప్రదేశ్. మహబూబ్ అలీ (40) యూసుఫ్ అలీ, వృత్తి: పాత ఫోన్ల వ్యాపారం, నివాసం: హర్సౌలి గ్రామం, ముజఫ ర్నగర్, ఉత్తర ప్రదేశ్. దిన్ మహమ్మద్ (37) ఎ/శీ షమీ మ్ మహమ్మద్, వృత్తి: పాత ఫోన్ల వ్యాపారం, నివాసం: చర్తావల్, ముజఫర్నగర్, ఉత్తర ప్రదేశ్.ఆదిలాబాద్ పట్టణంలో పాత మొబైల్ ఫోన్ల వ్యాపారం పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఈ నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సీ ఐ బి. సునీల్ కుమార్ తెలిపారు. గత 30 న రాత్రి సు మారు 11:30 గంటలకు ఆదిలాబాద్ బస్టాండ్ సమీపంలోని మహమ్మదీయ లాడ్జ్ ముందు అనుమానాస్పదంగా బ్యా గులు తీసుకుని వెళ్తున్న నలు గురు వ్యక్తులను పోలీసులు ఆపి తనిఖీ చేయగా, వారి ప్ర వర్తన అనుమానాస్పదంగా ఉండటంతో వెంటనే వారిని పట్టుకుని బ్యాగులను పరిశీ లించారు.ఈ పరిశీలనలో ప నిచేయని కీప్యాడ్ మొబైల్ ఫోన్లు, పలు మొబైల్ పార్ట్స్ (మదర్‌బోర్డులు, బ్యాటరీలు, సాకెట్లు, చిప్‌లు)లభ్యమ య్యాయి. అనంతరం మధ్య వర్తులను నియమించి విచారణ చేయగా, వారు ఉత్తరప్రదే శ్ రాష్ట్రం ముజఫర్నగర్ ప్రాంతానికి చెందినవారని తెలిపా రు.వారు ఆదిలాబాద్ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ పాత మొబైల్ ఫోన్లు



తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని విడదీ సి మదర్‌బోర్డులు, బ్యాటరీలు, చిప్‌లు వేరు చేసి మర మ్మతు చేసిన పాత ఫోన్లలో అమర్చేవారని తెలిపారు. క స్టమర్ల డేటా ఐఎంఈఐ నంబ ర్లను సేకరించి, బ్యాంకు అధి కారులుగా నటిస్తూ ఓటీపీలు తీసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. మిగిలిన స్క్రాప్ మొబైల్ ఫోన్ లను భాగాలను ముజఫర్నగర్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు తె లిపారు. నిందితుల వద్ద నుం డిరియల్ మీ 12 5జి, సామ్ సంగ్ ఎ20, మోటో జి9, గెలా క్సీఎ14 5+ మొబైల్ ఫోన్లు, అలాగే మదర్ బోర్డులు, బ్యాట రీలు, సాకెట్లు, చిప్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థా నంలో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్సై అశోక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లా నిర్మాణానికి చర్యలు

గంజాయి వ్యసనానికి అలవాటు పడ్డ 14 మందిని డి అడిక్ష న్ సెంటర్ కి తరలింపు

కుటుంబ సభ్యుల కోరిక మేరకు డిఅడిక్షన్ సెంటర్ కు తరలించిన న్యాయస్థానం

గంజాయి బారిన బాధపడుతున్న, గంజాయి వ్యసనానికి గురైన బాధితుల తల్లిదండ్రులు నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చు

గంజాయి తో సంబంధం ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల పై అర్ధరాత్రి గంజాయి కై తనిఖీ లు, ప్రత్యేక కిట్లచే పరిశీలన

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో,మే 2 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేం దుకు జిల్లా పోలీస్ యంత్రాం గం అహర్నిశలు కష్టపడుతూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తె లిపారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా గత నెలలో 16 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 28 మంది పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, గంజాయి వ్యస నం ద్వారా అలవాటుపడ్డ 14 మంది గంజాయి బాధితులను కోర్టు ద్వారా 30 రోజులపాటు డిఅడిక్షన్ సెంటర్లకు తరలిం చడం జరిగిందని, వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు వీరిని డిఅడిక్షన్ సెంటర్లను తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి బారిన పడి న, గంజాయి మాదకద్రవ్యాల వ్యసనాలకు అలవాటుపడ్డ వ్యక్తుల తల్లిదండ్రులు నిర్భయంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని పోలీసులు సహాయం చేసి వారికి చికిత్స అందజేసే ప్రయత్నం చేయడం జరుగుతుంద నిహామీ ఇచ్చారు. జిల్లాలో గంజాయి నిర్మూలన చేయడా నికి గంజాయి తాగే వారిచే అల వాటును మార్పించడం, అదేవిధంగా మాదకద్రవ్యాల ను గంజాయి లాంటి వాటిని అక్రమంగా తరలించే వారిపై, పండించే వారి, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని జిల్లాలో కనుమరుగు చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత నెలలో గంజా యితో సంబంధం ఉండి రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లు నమో దైన వారిపై అర్ధరాత్రి ఆకాశం నిర్వహిస్తూ వారికి గంజాయి



సేవించి కిట్లచే పరిశీలిస్తూ, ఒ కవేళ గంజాయి సేవించినట్లు వస్తే వారిపై చర్యలు తీసుకుం టూ గంజాయిని కట్టడి చేసే చర్యలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. గత నెల లో దాదాపు 60 మంది సస్పెక్ట్ షీటర్లు, రౌడీ షీటర్లు తనిఖీ చే సిన సందర్భంలో 15 మంది గంజాయి సేవించినట్టు తనిఖీ లో తేలగా వారిపై కేసులు న మోదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని రకాలుగా గంజాయిని కట్టడి చేసి మాద కద్రవ్యాల రహిత జిల్లాగా ఆది లాబాద్ జిల్లాను రూపుమా పేందుకు జిల్లా పోలీసు వ్యవ స్థ కృషి చేస్తుందని తెలిపారు.

## విద్యుత్ వారోత్సవాల పోస్టర్ విడుదల



**జన్నారం,మే2(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో శనివారం రోజున విద్యుత్ వారోత్సవాలలో భాగంగా విద్యుత్ పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కరెంటు షాక్ తగలకుండా రైతులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సర్పంచ్ సుతారి సుమలత విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు పొలాల వద్ద, ఇళ్ల వద్ద విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, తెగిపడిన వైర్లను తాకవద్దని, వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ గంగన్న, జూనియర్ లైన్మెన్ తిరుపతి,వార్డు మెంబర్ అరె శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కుమార్, మెడ విజయ్, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## “సే నో టు డ్రగ్స్” ర్యాలీ

**హనుమకొండ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా “సే నో టు డ్రగ్స్ ” అంశంపై శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హనుమకొండ అదాలత్ సర్కిల్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీ ను వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ విశ్వజ పోలీస్, ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఈగల్ టీం, ఆశా వర్కర్లు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్ :** నంది నగర్ నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. తోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపల్) మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అయన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు.

## ఇవానా జువెల్స్ ప్రారంభం

**హైదరాబాద్ :** బంగారం వజ్రాభరణాల కలెక్షన్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని విక్కీ ఫ్లో చైర్ పర్సన్ శ్రీధర్ రెడ్డి అన్నారు హైదరాబాద్ సోమాజిగూడ రాజ్ భవన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవానా జువెల్స్ షోరూమ్ ను నిర్వాహకులతో కలిసి ఆమె లాంచ్ చేశారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్ జువెలరీకి ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని హైదరాబాదులో కొత్తగా మరో షో రూమ్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినంద

# శనగలు జొన్నలు పూర్తిగా రైతుల నుండి కొనుగోలు చేయాలి

**పూర్తిగా కొనుగోలు చేసే వరకు రైతులతో కలిసి ఉద్యమం చే పడతాం**

**శనగలు, జొన్నలు కొనుగోలుకు ప్రభుత్వం దిగిరావడం ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం**




**ఆదిలాబాద్ బ్యూరో,మే 2 (ప్రజా జ్యోతి)**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారిని తీవ్ర ఇ బ్బందులకు గురి చేస్తున్నాయని మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆరోపించారు. శనివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. శనగలు జొన్నలు కొనుగోలు చేయాలని రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు తాము శ్రీకారం చుట్టగా దీనికి భయపడి ప్రభుత్వం వెంటనే దిగివచ్చిందని, త్వరలోనే శనగలు జొన్నలు కొనుగోలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించడం ఆశ్చర్య కరంగా ఉందని పేర్కొన్నారు. జొన్నలు, శనగలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దిగి రావడం ఇది బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన విజయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులను అనేక విధాలుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. పంట కొనుగోళ్ల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపట్టిన తరువాతే జొన్నకొను గోళ్లను ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఇది రైతులు, బీ ఆర్ ఎ స్ సాధించిన విజయమని ఆయన పేర్కొన్నారు. వచ్చే 5 వతేదీ లోపు శనగలు జొన్నలు కొనుగోళ్లను కూడా ప్రారంభించాలని, లేనిపక్షంలో మరింత తీవ్ర ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్ర తినిధులు రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి కలిగి ఉంటే వారు పండించిన పంటను వంద శాతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఎప్పుడో స్థానిక ఎంపీ ఎమ్మెల్యే లు లాభాలపై దృష్టి సారించడం కాకుండా రైతులకు రావ లసిన లాభాలపై దృష్టి సారించాలని హెచ్చరించారు. బిఆ ర్ ఎస్ పార్టీ చేసే పోరాటాలతో జిల్లా యంత్రాంగం దిగివచ్చి కొనుగోలు ప్రారంభిస్తాం అన గానే ఉటా హుటేనా ఎమ్మె ల్యే పాయల శంకర్ వీడియో విడుదల చేయడం ఆశిస్పదంగా ఉందన్నారు..అదేవిధంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేపట్టిన ధర్నా ఫలితంగానే ప్రభుత్వం జొన్న కొనుగోళ్లపై ప్రకటన చేయాల్సి వచ్చిందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమంపై దృష్టి సారించాలని, లేనిపక్షంలో రైతుల తరపున నిరంతరం పో రాడతామని స్పష్టం చేశారు.

**ఈ గుడ్డి ప్రభుత్వానికి రైతుల మీద చిత్తశుద్ధి లేదు**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఏలుతున్న ప్రభు త్వం గుడ్డి ప్రభుత్వమని, రై తులు ఎంతో నష్ట పోతుంటే చూస్తూ ఊరు కుంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆరోపించారు. రైతులు పం డించిన పంటలను కొనుగోలు చేయలేని ఈ గుడ్డి ప్రభుత్వా నికి ముందు చూపు లేక రైతు లు పండించిన పంటలను కూడా కొనుగోలు చేయలేని స్థా యికి దిగజారిందని ఆరోపించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రైతులు పంటలన్నీ తగలబడి తీవ్రంగా నష్టపోతుంటే ఈ సోయిలేని ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదని, కనీసం సర్వేకాని, విచారణ కానీ చేపట్టడం లేదని విమర్శించారు. ఈ నెలలో రైతులు పండించిన అన్ని పంటలను కొనుగోలు చే యకపోతే రైతులతో కలిసి రైతుల కోసం పార్టీ తరుపున భారీ మొత్తంలొ ధర్నాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, మె ట్టు ప్రహ్లాద్, బట్టు సతీష్, దాసరి రమేష్, ఆప్ కంగంగయ్య జంగిలి ప్రశాంత్, దయానంద్, తదితరులు పాల్గొ న్నారు.

# దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత

**దుబ్బాక :** శనివారం నాడు జరిగిన దుబ్బాక ప్రజాపాలన కార్యక్రమంలో ఉద్రిక్తత తలెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిలదీసారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతుండగా అధికారులు మైకులు కట్ చేసారు. దీంతో ఆగ్రహంతో ఎమ్మెల్యే మైకులను నేలకేసి కొట్టివేసారు. వడ్ల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని నేలపై కూర్చొని నిరసనకు దిగారు.

## స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ఆధునిక కెన్నెల్‌శ్రీ ప్రారంభం.

**మహబూబ్నగర్ :** జిల్లా పోలీస్ శాఖలో స్నిఫర్ జాగిలం "సింధు" కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక కెన్నెల్ జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రు మాట్లాడుతూ, నేర నియంత్రణలో స్నిఫర్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల పరిశీలన వంటి సందర్భాల్లో జాగిలాలు పోలీసులకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు. "సింధు" ఇప్పటికే శిక్షణ పొందిన నైపుణ్యంతో భద్రతా చర్యల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. సింధు కోసం ఏర్పాటు చేసిన ఈ కెన్నెల్ ను ఆధునిక సదుపాయాలతో నిర్మించామని, ఇందులో శుభ్రత, సరైన గాలి ప్రవాహం, విశ్రాంతి కోసం అనుకూల వాతావరణం, తాగునీరు మరియు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి డాగ్ స్క్వాడ్ (జాగిలాల దళం)ను అభివృద్ధి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని శిక్షణ పొందిన జాగిలాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఔః రత్నం, ఒఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఖీఎ లు కృష్ణయ్య, పోలీస్ అధికారులు, జాగిలాల దళం సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తతతో "సైబర్ క్రైమ్" ను అడ్డుకోగలం

**ఈ వారం సైబర్ క్రైమ్ లో 18 ఫిర్యాదులు నమోదు ఆర్థిక నేరాలలో గంటలోపు 1930 కి సంప్రదించాలి**

**యువత, మహిళలు, ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అన్ని రంగాల వారిని చేస్తున్న సైబర్ నేరగాళ్లు**

**జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వె స్ట్మెంట్ ఫ్రాడ్, ఓటిపి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, ఏఐ మెసే జ్ వీడియో ఫ్రాడ్, హనీట్రాప్, ప్రస్తుతం మనీ లాండరింగ్ అంటూ మోసాలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 2 (ప్రజా జ్యోతి)**దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశం తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల ప్రజలు అప్రమత్తత తో ఉంటూ ఎలాంటి అత్యవ సర సమయంలోనైనా ఆర్థిక నేరాలు జరిగిన సందర్భం లో నైనా వెంటనే 1930కు సంప్ర దించి సహాయం పొందవచ్చును తెలిపారు. ఆర్థిక నేరాలలో "గోల్డెన్ హవర్" ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న సొమ్ము తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలను నిరుద్యోగులను, యువకులను అత్యాశ చూపి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో ప్రజలు సైబర్ నేరగాల ఉచ్చులో పడుతున్నారని విషయాన్ని గుర్తుంచు కోవాలని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జాబ్ ఫ్రాడ్, ఇన్వె స్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఓటి పి ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, బి జినెస్ లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, హనీ ట్రాప్, మనీ లాండరింగ్ అంటూ ప్రజలను అక్ష రాస్యత లేని వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని వారి మాటలను నమ్మవద్దని, ఎలాంటి సందేహాల కైనా వెంటనే సం బంధిత పోలీస్ స్టేషన్ లో సం ప్రదించాలని తెలిపారు.జిల్లా లో నమోదైన పలు సైబర్ నేరాల కు సంబంధించిన వివ రాలు, జైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద సోషల్ మీ డియాలో స్క్రిప్ట్ రాయడం పై ఉద్యోగం అంటూ బాధితుని వద్ద 6000 రూపాయలను మోసం చేశారు. ఉట్నూరు మండలంలో ఒక బాధితుని వద్ద ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని 1,95 వేల రూపాయలను మోసం చేశారు. ఇచ్చోడ మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ ఏపీకె ఫైల్స్ ద్వారా ఫోన్ లోని డాటా చోరీకి గురి అయ్యి బాధితున్ని తిరిగి బ్లాక్ మెయిల్ చేయడంతో ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ లో దుస్తులను ఖరీదు చేస్తే తిరిగి ఇచ్చే క్రమంలో, నకిలీ కస్టమర్ కేర్ ద్వారా 5000 రూపాయలను మోస పోయారు. మావల మండలంలోని ఒక వ్యక్తి వద్ద నకిలీ హెల్త్ పాలసీ పేరుతో పదివేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తిరస్కరించారు.ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పున రావృతం అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు వీటి పట్ల అప్రమత్తతతో వ్యవహరిస్తూ సైబర్ మోసాలకు గురికాకుం డా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.